పత్రికా ప్రకటన-1 రంపచోడవరం దేవీపట్నం జూలై 2,2019.

పోలవరం ప్రాజెక్టు మూలంగా నిర్వాసితులైన వారి కాలనీల నిర్మాణాలలోనాణ్యతా ప్రమాణాలు విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని జిల్లా సంయుక్త కలెక్టరు మరియు ఆర్ ఆర్ ప్రాజెక్టు ఎడ్మినిస్ట్రేటరు లక్ష్మీషా గుత్తేదారులను హెచ్చరించారు. మంగళవారం ఆయన ఇందుకూరు-1, పెదబీంపల్లి ,కృష్ణునిపాలెంలలో నిర్వాసిత కాలనీల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణునిపాలెంలో 18 గ్రామాలకు చెందిన గిరిజనేతరులకు 1067 గృహాలతో కాలనీ నిర్మాణ యూనిపారంగా నిర్మించాలని గుత్తేదారులకు సూచించారు. ఈ గృహాలన్ని బేస్ స్దాయికి దిగువన ఉన్నాయని నిర్మాణపనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. నివేదికలు, మ్యాపులు ఆధారంగా నిర్మాణ స్దాయిలని ఆయన పరిశీలించి వీటికి అనుబందంగా మౌళికసదుపాయాలైన డిఆర్ డిపో, షాపింగ్ కాంప్లెక్సు పాఠశాల, కమ్యూనిటీహాలు, రోడ్లు, పార్కుల నిర్మాణాలను ఆయన ఇంజనీర్లు గుత్తేదారులను అడిగి తెలుసుకొని పక్కాగా నిర్మాణపనులు నిర్వహించాలని ఆదేశించారు. కాలనీల నిర్మాణాల ద్వారా నిర్వాసిత కుటుంబాలలో సంతృప్తి స్దాయిలను పెంచేలా నిర్మాణాలు ఉండాలన్నారు. అలాగే పెద్ద కాలనీ కావున డంపింగ్ యార్డును కూడా నిర్మించాలని ఆదేశించారు. దీనికి సమాంతరంగా నిర్వాసిత కాలనీ గృహాలకు పట్టాలు కూడా రూపొందించి ఇవ్వాలని ఆదేశించారు. పట్టాతోపాటు అఫిడవిట్ లేవుట్ ను కూడా లబ్దిదారునికి అందించాలన్నారు నాణ్యత విషయంలో ఎట్టిపరిస్దితుల్లోను రాజీ పడే ప్రసక్తి లేదని పునరుద్ఘాటించారు. వివిధ బిల్లులు, భూసేకరణ నిధులుకు సంబందించి పెండింగ్ బిల్లులు త్వరలో చెల్లించడానికి అన్నిచర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. పనులు మాత్రం ఆగకుండా సజావుగా కొనసాగించాలని గుత్తేదారులను కోరారు. అనంతరం పెదబీంపల్లి నిర్వాసిత కాలనీని ఆయన సందర్శించారు. సుమారు 67 మంది మంది నిర్వాసితకాలనీ అని పెనికెలపాగు, మడిపల్లి గ్రామాలకు చెందిన నిర్వాపితులకొరకు నిర్మించడం జరుగుతోందన్నారు. మానవవనరులు, మిషనరీని పెంచి నిర్మాణపనులు వేగిరపర్చాలని ఆదేశించారు. కాపర్ డ్యామ్ నిర్మాణం మూలంగా గోదావరి నది వరద పెరిగినా అందుకు తగట్టుగా వరద నిర్వహణ సహాయకచర్యలు జిల్లా యంత్రాంగం చేపడుతుందని నిర్వాసితులకు భరోసా ఇచ్చారు. ఎవ్వరూ భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. నిర్వాసితులు కోరుకున్న చోట్ల వారి అభీష్టానికి అనుగుణంగా నే కాలనీ గృహాలు నిర్మించడం జరుగుతోందన్నారు. రానున్న డిశంబరు నాటికి కాలనీలు పూర్తి చేసేలా ఇంజనీర్లు అన్నిరకాల చర్యలు తీసుకున్నారన్నారు. అపంతరం ఇందుకూరు -1 నిర్వాసిత కాలనీని ఆయన సందర్శించారు. స్దానికంగా 230 మంది నిర్వాసిత కుటుంబాలవారికి గృహాలు నిర్చిండం జరుగుతోందన్నారు. మంటూరు ఆగ్రహారం నిర్వాసితులకోరకు చేపట్టారన్నారు. కాలనీలకు అనుబంధంగా అన్ని రకాల సదుపాయాలు మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందన్నారు. అక్కడే ఆయన మొక్కలు నాటారు. కాలనీ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడం జరుగుతుందన్నారు. సత్యసాయా ట్రస్టు సురక్షిత త్రాగునీరు పరఫరా కావాని నిర్వాసితులు కోరకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గోకవరం- దండింగి ఆర్& బి రోడ్లు విస్తరణ కొరకు కృషిచేస్తానని అన్నారు.

అనంతరం రంపచోడవరం ఐటిడిఎ కార్యాలయములో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఇంజనీర్లుతో సమావేశం నిర్వహించి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబందించి 41.15 కాంటూరుకు చేపట్టిన పునరావాస కార్యక్రమాలు, భూమికి-భూమి, ముంపుబారిన భూములుకు ఇళ్లకు చెల్లించిన నష్టపరిహారాలు వివరాలు నిర్వాపితులుకు జీవనోసాదులు పెంపుదలకు చేపట్టిన కార్యక్రమాలును పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా

రంపచోడవరం, చింతూరు పి.ఓ.లు ఆయనకు విశదీకరించారు. 41.15 వద్ద ఇప్పటివరకు భూసేకరణ ప్రక్రియ పూర్తికాబడిందని వారు జె.సి కి తెలిపారు.ఇటీవల కాలములో మూడు నెలలుగా వివిధ రకాలు బిల్లులు చెల్లింపులు జరగక పెండింగ్‌లో వున్నాయన్నారు. దేవీపట్నం, పూడిపల్లి, సీతనపల్లి కొత్తగూడెం గ్రామాలో భూసేకరణ, నష్టపరిహారాలు చెల్లింపులుపై ఆరా తీసారు. రెండు ఐటిడిఎల పరిధిలో దేవీపట్నం, విఆర్‌పురం, కూనవరం (మూడు) మండలాలలోని 59 ఆవాసాలలో ఎస్‌టి కుటుంబాలు 4,340, గిరిజనేతర కుటుంబాలు 2478 కుటుంబాలు నిర్వాసితులుగా గుర్తించామన్నారు. వీరి కొరకు ఇప్పటివరకు 11 ఆవాసాలకు చెందిన నిర్వాసితులకు 7 కాలనీలు నిర్మాణం చేపట్టి 1338 కుటుంబాలుకు పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. మిగిలిప 5,080 కుటుంబాలకు కాలనీలు నిర్మించడం జరుగుతోందన్నారు. భూమికి భూమి ఇచ్చి వాటిని చదును చేస్తూ ఫలదాయకంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. బి,సిలు ఓ.లు కొరకు గృహ నిర్మాణం వ్యయాన్ని మరో రూ 50 వేలు పెంచాలని ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఇంతకుముందు వచ్చిన గొదావరి వరదకు ఇప్పుడు వచ్చేది కొంత భిన్నంగా ఉండే పరిస్దితులు ఉన్నాయని అందుకు తగట్టుగా సహామక చర్యలు చేపట్టాల్పి వుంటుందన్నారు. అన్నిరకాలు పునరావాస కార్యక్రమాలు భూసేకరణ కార్యక్రమాలు సజావుగా నిర్వహించాలని అధికారులను ఇంజనీర్లును ఆయన ఆదేశించారు. ప్రాజెక్టు ఎడ్మినిస్ట్రేటరుగా తనదృష్టికితేవాల్సిన అంశాలను అయన అధికారులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో పి.ఓ లు నిషాంత్‌కుమార్, ఎం అభిషిక్త్ కిశోర్ స్పెషల్ కల్టెకరు ఇ మురళి, ఇంచార్జ్ ఆర్‌డిఒ ఎస్ మల్లిబాబు, గృహనిర్మాణ సంస్ద పధక సంచాలకులు జి.వి ప్రసాద్, డిఇ సత్యనారాయణ, తాహసిల్దారు పాపమ్మ వివిదశాఖలకుచెందిన అధికారులు ఇంజనీర్లు తదితరులు పాల్గోన్నారు. పోటోలు –5